మహా పత్రిక 08
ANN తెలుగు
మంగళవారం, హైదరాబాద్ | 13-01-2026 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM



## నేడు పట్నానికి ఎమ్మెల్యే రంగారెడ్డి

**రంగారెడ్డి జిల్లా మహా:** నేడు రైతులకు వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే రంగారెడ్డి పంపిణీ చేయనున్నారు. రైతు ప్రభుత్వం రైతుల కోసం నేడు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా, నియోజకవర్గ శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, లబ్ధిదారులకు వ్యవసాయ పరికరాలు, యంత్రాలు పంపిణి చేయనున్నారు.

# హిమాయత్ నగర్ లో అండర్ డ్రైనేజీ మురుగు కాలువ నిర్మాణ శంకుస్థాపన

### మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**మొయినాబాద్ మహా:** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద 15 కోట్లతో సీసీ రోడ్డు పనులు, హిమాయత్ నగర్ చౌరస్తాలో అండర్ డ్రైనేజీ మురుగు కాలువల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చిలుకూరు దేవాలయం వద్ద బాత్రూమ్ నిర్మాణానికి శంకుస్థాపన, మొయినాబాద్ మండల కేంద్రంలో చందానగర్ నుంచి కావేలి గూడశంషాబాద్ రోడ్డుకు 30 కోట్లతో రోడ్డు వెడల్పు పనుల కార్యక్రమాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల కాలే యాదయ్య, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో హిమాయత్ నగర్ గ్రామంలోని ప్రజలు జాతీయ రహదారిపై నిత్యం మురుగు నీరు దీనిపై చిలుకూరు బాలాజీ వెళ్లే భక్తులు వెళ్తుండడంతో స్వయంగా చూసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ దుర్వాసనలో ఎలా ఉంటున్నారని, ఆలోచించి.



అండర్ డ్రైనేజీ నిధులు పనులకు ఆయననే స్వయంగా శంకుస్థాపన చేయడం జరిగింది. హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు పల్లగోల్ల మల్లేష్ యాదవ్, అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించి. మాట్లాడుతూ.. అండర్ డ్రైనేజీ మురుగు కాలువ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్నారు. హిమాయత్ నగర్ ప్రజలు, నాయకుల కృషి నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖాజామోహిజుద్దీన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, పీఏసీఏస్ చైర్మన్ చంద్రారెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, నేరెట్ల రాజు గౌడ్, సలీం, మాల రాజు, వాజీర్, సదానందం గౌడ్, మల్లేష్ యాదవ్, కుశంగల నవీన్, ఫిరంగీ భాస్కర్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో శంషాబాద్ జోన్ ను క్లీన్ అండ్ గ్రీన్ చేద్దాం



### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

**రాజేంద్రనగర్ మహా ;** స్వచ్ఛభారత్ లో భాగంగా స్వచ్ఛతాహి సేవ లో గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంయ శంషాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ 2026' కార్యక్రమని సోమవారం శంషాబాద్ జోన్ కమిషనర్ చంద్రకళ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. స్వచ్ఛత హి సేవ పలు పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. వివేకానందుడు చెప్పినట్లు సేవయే పరమావధి, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సమాజానికి చేసే గొప్ప సేవ అన్నారు. ప్రభుత్వం మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు తన వంతుగా తన ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన పిల్లలు ఆడుకునే పార్కులు మనం నడిచే వీధులు చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం మన ప్రాథమిక విధిఅన్నారు. యువజన దినోత్సవం లో యువత అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ జనవరి 11 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావలసిందే అన్నారు. మన అందరి సహకారంతో క్లీన్ అండ్ గ్రీన్ శంషాద్ జోన్ ఏర్పాటు చేద్దాం. మన ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందాంన్నారు. ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులను అభినందించారు. అందరం కలిసి స్వచ్ఛ భారత లక్ష్యాన్ని సాధిద్దాం అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛతహి సేవ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.




## భూభారతి చట్టం-2025తో రైతు సమస్యల పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూ భారతిని ప్రవేశ పెట్టడం జరిగినది. భూభారతి చట్టం2025 ద్వారా రైతు సమస్యల పరిష్కారం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భూభారతి చట్టం2025 ద్వారా రైతుల, భూ యజమానుల సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుచున్నది. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, నేను జిల్లా అదనపు కలెక్టర్ గా ఆగస్టు 2న బాధ్యతలు స్వీకరించిన తర్వాత, నేను నా స్థాయిలో నా లాగిన్ నుండి సుమారు 4650 భూభారతి ఫైళ్లను పరిష్కరించడం జరిగినదని, ఇంత మొత్తంలో భూభారతి ఫైళ్లను పరిష్కరించినందుకు చాలా సంతృప్తిగా ఉందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి తెలిపారు.

# స్వామి వివేకానంద బాటలో యువత నడవాలి!

**రంగారెడ్డి జిల్లా మహా:** యువతకు స్ఫూర్తి ప్రదాత, (జాతీయ యువజన దినోత్సవం) స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా, ఆరుట్ల గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, ఆరుట్ల గ్రామ సర్పంచ్ మనిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వామి వివేకానంద చూపిన బాటలో యువత నడవాలని, యువత స్వామి వివేకానంద చెప్పినట్లు తమ వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజసేవలో ఉండాలని కోరారు. ప్రతి రోజు కొంత సమయాన్ని తన శరీర, మానసిన ఉల్లాసనికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు నూతనగంటి శేఖర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి జానీపాష, గ్రామ గొర్రె మేకల పెం



పకదారుల సహకార సంఘం చైర్మన్ చిందం జంగయ్య, జిల్లా నాయకులు కొంగరి వెంకట్ రెడ్డి, మొర్రి ఐలయ్య, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు పున్నం రాము, మాడ్గుల బాలమణి, మొర్రి పద్మ, లాలగారి మనమ్మ, సతీరి సత్యం, నాయకులు మంకు వినోద్, ముద్దం శ్రీనివాస్, సంతోష్, అచ్చన రవి, తవిటి నర్సింహో, కొత్తపల్లి సాయి గౌడ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రాయపోలు సర్పంచ్ మమత

- గ్రామ అభివృద్ధికి సహకరించాలన్న సర్పంచ్
- గ్రామాల అభివృద్ధి తన బాధ్యతన్న ఎమ్మెల్యే


**రంగారెడ్డి జిల్లా మహా:** రాయపోలు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ మమతా శ్రీశైలం, ఎమ్మెల్యేను కోరారు. సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తొర్రూర్ లోని తన క్యాంపు కార్యాలయంలో కలిసిన, ఇబ్రహీంపట్నం మండలం, రాయపోలు గ్రామ సర్పంచ్ అచ్చన్న మమతా శ్రీశైలం, ఉపసర్పంచ్ గోదాల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంకాల దాసు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తమ గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రంగారెడ్డి, నియోజకవర్గంలోని మండలాల, గ్రామాల, మున్సిపాలిటీల



అభివృద్ధి తన బాధ్యత అని తెలిపారు. రాయపోలు గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్ని తెలిపారు.



# సినిమా వార్తలు



# ఓవర్ టూ గ్రౌండ్..

## సినీతారల క్రికెట్ లీగ్ వచ్చేస్తోంది



ప్రతి ఏటా సినిమాలతో మాత్రమే కాదు.. క్రీడలతోనూ అలరించేందుకు హీరోలు సిద్ధమయ్యారు. ఇప్పటి వరకు తెరపై అలరించిన స్టార్స్ గ్రౌండ్‌లో అడుగుపెట్టనున్నారు. సినీ హీరోస్ అంతా అలరించే సీసీఎల్ (సెలబ్రిటీ క్రికెట్ లీగ్) మళ్లీ వచ్చేస్తోంది. ఈ ఏడాది సీజన్‌తో అభిమానులను అలరించనున్నారు. ఈ ఏడాది సీసీఎల్ (సెలబ్రిటీ క్రికెట్ లీగ్) జనవరి 16 నుంచి ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ మ్యాచ్‌లను జియో హాట్‌స్టార్‌లో లైవ్ స్ట్రీమింగ్ చేయనున్నారు. ఈ సీజన్‌లో మొత్తం ఎనిమిది జట్లు తలపడనున్నాయి. వైజాగ్ వేదికగా ప్రారంభం కానున్న ఈ సీజన్‌లో తెలుగు వారియర్స్ తన తొలి మ్యాచ్ భోజ్‌పురి దబాంగ్‌స్‌తో తలపడనుంది. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు హైదరాబాద్ వేదికగా జరగనున్నాయి.



## డైరెక్టర్‌ను హత్తుకున్న మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన చిత్రం 'మనశంకర వరప్రసాద్‌గారు'. ఈ మూవీ సంక్రాంతి కానుకగా ఈ రోజే థియేటర్లలో విడుదలైంది. తొలిసారి వీరిద్దరి కాంబోలో వస్తోన్న మూవీ కావడంతో ఫ్యాన్స్‌లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇవాళ విడుదలైన ఈ సినిమాకు అందుకు తగ్గట్టుగానే పాజిటివ్ టాక్ వస్తోంది. తొలి షో నుంచే ఆడియన్స్ నుంచి సూపర్ హిట్ అనే కామెంట్స్ వస్తున్నాయి. దీంతో మూవీ టీమ్ సంబురాల్లో మునిగిపోయింది. మనశంకర వరప్రసాద్ గారు మూవీకి హిట్ టాక్ రావడంతో అనిల్ రావిపూడిని మెగాస్టార్ అభినందించారు. చిరు హత్తుకున్న వీడియోను డైరెక్టర్ అనిల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ స్వీట్స్ తినిపించారు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. ఇది చూసిన నెటిజన్స్ సూపర్ హిట్ కాంబో అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా.. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా.. వెంకీమామ కీలక పాత్రలో మెరిశారు.



# బిజీ బిజీ

హీరో ప్రభాస్ ఫుల్ బిజీ బిజీ కాబోతున్నారు. ఆయన హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలజీ సినిమా 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ సినిమా దాదాపు రూ.1000 కోట్లకు పైగా కలెక్షన్‌స్‌ను రాబట్టింది. ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కల్కి 2'ను ప్రకటించారు మేకర్స్. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ని ఫిబ్రవరి నుంచి ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నారట నాగ్ అశ్విన్. ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు ప్రభాస్. వచ్చే నెలలో ఆయన ఇండియాకు తిరిగి వచ్చినవెంటనే 'కల్కి 2898 ఏడీ' చిత్రీకరణలో పాల్గొంటారు. ఈ షెడ్యూల్‌లో కమల్‌హాసన్ కూడా పాల్గొనే అవకాశాలు ఉన్నాయనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఇక ఈ సినిమాతో పాటుగా 'ఫౌజి', 'స్పిరిట్' చిత్రాలు కూడా చేస్తున్నారు ప్రభాస్. ఈ సినిమాల చిత్రీకరణలను ఈ ఏడాదిలోనే పూర్తి చేయాలనుకుంటున్నారట. ఇలా బ్రేక్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత వరుస సినిమాలతో ప్రభాస్ ఫుల్ బిజీగా ఉంటారని ఊహించవచ్చు. ఈ సంగతి ఇలా ఉంచితే.. ప్రభాస్ హీరోగా నటించిన 'ది రాజాసాబ్' ఈ నెల 9న విడుదలైంది. ఈ సినిమాకు మూడు రోజుల్లోనే రూ.183 కోట్లు వచ్చాయని చిత్రయూనిట్ పేర్కొంది.

# చీకటిలో.. శోభిత సినిమా ట్రైలర్ చూశారా?


అక్కినేని కోడలు శోభిత ధూళిపాళ పెళ్లి తర్వాత చేస్తున్న ఫస్ట్ ప్రాజెక్ట్ చీకటిలో. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో రిలీజవుతోంది. సోమవారం (జనవరి 12న) ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇందులో శోభిత క్రైమ్ యాంకర్ సంధ్యగా కనిపించింది. మొదట జర్నలిస్ట్‌గా పనిచేసినా.. తర్వాత జాబ్ నచ్చలేదని మానేసి పాడ్‌కాస్ట్ ప్రారంభించింది. ఆ పాడ్‌కాస్ట్‌కు చీకటిలో అన్న టైటిల్ ఖరారు చేసింది.

**క్రైమ్ యాంకర్‌గా శోభిత**

సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అందులో మాట్లాడింది. ఎంత పెద్ద క్రిమినల్ అయినా ఏదో ఒక తప్పు చేస్తాడు అంటూ ఓ సీరియల్ కిల్లర్ గురించి ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టింది. దీంతో సదరు సీరియల్ కిల్లర్.. చిమ్మ చీకటిలో ఇంకో ప్రాణం గాల్లో కలిసిపోతుందని ముందుగానే వార్నింగ్ ఇస్తాడు. మరి అతడిని హీరోయిన్ పట్టుకుంటుందా? అదే సమయంలో అతడి బారి నుంచి తనను తాను రక్షించుకుంటుందా? అన్న విశేషాలు సినిమా చూసి తెలుసుకోవాల్సిందే!

**సినిమా**

చీకటిలో మూవీలో శోభితతో పాటు విశ్వదేవ్ రాచకొండ, చైతన్య విశాలక్ష్మి, ఈషా చావ్లా, జాన్సీ, ఆమని, వడ్లమాని శ్రీనివాస్, రవీంద్ర విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహించగా శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. ఈ సినిమా జనవరి 23న నుంచి తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com